సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటే లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పతకాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కోచ్ సంతోష్ ఆధ్వర్యంలో కరాటే లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఇటీవల మధురవాడ చంద్రంపాలెం లో కన్వెన్షన్ లో జరిగిన 5వ ఎస్ ఎస్ కే ఏ ఐ సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో బాలబాలికలు విజయం సాధించారు. ఈ పోటీలను వాల్తేరు మార్షల్ ఆర్ట్స్ దూ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నేషనల్ షోటోకన్ కరాటే అసోసియేషన్, వారు నిర్వహించటం జరిగింది. ఈ పోటీలలో కాటా మరియు కుంటిలో పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సత్య కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ఈ కరాటే లో ఇంకా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, కోచ్ కె.సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ఉత్సవాల్లో ప్రతీఒక్కరూ భాగస్తులు కావాలి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు

- సిరిమాను తయారీ ప్రక్రియకు శ్రీకారం



విశాలాంధ్ర-గంట్యాడః శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ, విజయనగరం ఉత్సవాల్లో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గంట్యాడ మండలం కొండ తామరాపల్లి గ్రామంలో వెలసిన, పైడితల్లి అమ్మవారికి ప్రతిరూపంగా భావించే సిరిమాను వృక్షాన్ని మంత్రి శ్రీనివాస్ బుధవారం సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల జయజయద్వానాల, మధ్య చెట్టుకు గొడ్డలితో గాట్లు పెట్టి సిరిమాను తయారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర కల్పవల్లి పైడితల్లి అమ్మవారు విజయానికి ప్రతిరూపమని పేర్కొన్నారు. అమ్మవారి సిరిమాను పండుగను, దానితోపాటుగా విజయనగరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ ఉత్సవాల్లో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. అమ్మవారు సిరిమాను రూపంలో తమ నియోజకవర్గంలోని గంట్యాడ మండలంలో ప్రత్యక్షం కావడం తమ అదృష్టమని పేర్కొన్నారు. అమ్మవారు రాష్ట్రాన్ని చల్లగా చూడాలని, పరిశ్రమలు ఏర్పాటై యువతకు ఉద్యోగాలు రావాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఎల్సి గాదె శ్రీనివాసులనాయుడు, తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి, ఆర్డిఓ డి.కీర్తి, పైడితల్లి అమ్మవారి దేవస్థానం సహాయ కమీషనర్ కె.శిరీష, డిఎఫ్ఓ కొండలరావు, డీఎస్పీ గోవిందరావు, తాహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, ఆలయ ఇతర పూజారులు, మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, సిరిమాను, ఇరుసుమాను చెట్ల దాతలైన రైతులు చల్లా అప్పలనాయుడు, నారాయణమూర్తి, రామకృష్ణ, లోకవరపు సత్యం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రెవిన్యూ వినతులపై సానుకూలంగా వ్యవహరించాలి

కలెక్టర్ ఎస్.రాంసుందర రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: ప్రజల నుండి అందిన రెవిన్యూ వినతులకు సానుకూలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. వినతుల పై ప్రజల సంతృప్తి పెరగాలని అన్నారు. ఒక దరఖాస్తును తిరస్కరిస్తే అందుకు గలా కారణాలను అర్జీదారుకు వివరించాలని తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఓటర్ల జాబితా సవరణ, రీ సర్వే, పిజిఆర్ఎస్, హౌస్ సైట్స్ , మ్యుటేషన్లు, ఆర్ ఓ ఆర్ తదితర అంశాల పై మండల వారీగా సమీక్షించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2002 ఓటర్ల జాబితా తో 2025 ఓటర్ల జాబితాను మాప్ చేయాలని తెలిపారు. ఓటర్ల సవరణ కోసం అందిన ఫారం 6,7,8 లను నిర్దేశిత గడువు లోగా డిస్పోజ్ చేయాలని సూచించారు. మండల స్థాయి అధికారులు ఈ-ఆఫీస్ ద్వారా వారి కరెస్పాండెన్స్ చేయాలని, దీనివలన రికార్డ్ భద్రతగా ఉంటుందని తెలిపారు. ఈ ఆఫీస్ పై వర్క్‌షాప్ నిర్వహించి, త్వరలో అధికారులందరికీ అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జేసీ సేదు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ లు, డిప్యూటీ కలెక్టర్లు, సర్వే ఏ.డి , తహసీల్దార్లు, సర్వేయర్లు, డి.టి లు పాల్గొన్నారు.

ఎస్ కోట పట్టణంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

అధికార పార్టీ అండదండలున్నాయని ఆరోపణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అధికార పార్టీ అండతో శృంగవరపుకోట పట్టణంలో ఎర్రమట్టి అక్రమ రవాణాకు అడ్డాగా మారింది. గత నెల రోజులుగా లేఅవుట్లు, ఖాళీ స్థలాలకు భారీగా మట్టిని తరలిస్తూ అక్రమార్కులు లక్షలాది రూపాయలు కాజేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ట్రాఫిక్ ఎక్కువగా ఉండే సాయంత్ర వేళల్లో ఎస్ కోట పట్టణంలో కూడా నిరభ్యంతరగా మట్టి ట్రాక్టర్లు దూసుకుపోతుండటం నగర వాసులను ఆగ్రహానికి గురి చేస్తోంది. వెంకటరమణపేట పంచాయితీ, కొండమల్లిపూడి రెవెన్యూ పరిధిలో రోజూ రెండు జేసీబీలు, 20కుపైగా ట్రాక్టర్లు, లారీలు మట్టిని తరలిస్తుండటంతో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి.ఇదే విషయమై ప్రజలు పలుమార్లు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికులను నిరాశకు గురిచేస్తోంది.అక్రమ రవాణాకు వెనక ఇద్దరు అధికార పార్టీ నేతలే ఉన్నారన్న గుసగుసలు మరింత హాట్‌టాపిక్‌గా మారాయి అందు వలనే సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోలేదు అని సమాచారం. ఇప్పటకైన సంబందిత శాఖ అధికారాలు మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని స్థానికలు కోరుతున్నారు.

మొక్కజొన్న పంటకు రాయితీ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: అసెంబ్లీ వేదికగా వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి ఎమ్మెల్యే బేబీ నాయన పలు సమస్యలు తెలియజేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ప్రధాన వాణిజ్య పంట అయిన చెరుకుసాగుపై కొన్ని అనివార్య కారణాల వలన మా ప్రాంత రైతాంగానికి ఆసక్తి తగ్గి, మొక్కజొన్న ప్రధాన వాణిజ్య పంటగా పండించే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే ఆర్.వీ. ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) బుధవారం ఈరోజు అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన ప్రభుత్వానికి ప్రభుత్వం ధాన్యాన్ని ఎలా అయితే రైతులనుంచి సేకరిస్తుందో, మొక్కజొన్న పంటను కూడా అదేవిధంగా సేకరించాలని మరియు మొక్కజొన్న రైతులకు రాయితీలు కల్పించాలని, వ్యవసాయశాఖ మంత్రిని కోరారు.అలానే శ్రీగంధం, ఎర్రచందనం లాంటి పంటలపై కూడా రైతులు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు హార్టికల్చర్ డిపార్టుమెంటు ద్వారా మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దింతో నియోజకవర్గ పరిధిలో వివిధ మండలాల రైతులు ఎమ్మెల్యే బేబీ నాయనకు కృతజ్ఞతలు తెలిపారు.

అధికారుల సమక్షంలో రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర-మెరముడిదాం : మండలంలో గర్భం గ్రామం ఆర్ ఎస్ కే లో అధికారుల సమక్షంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. బుధవారం తహ సిల్దార్ సులోచనా రాణి, ఎంపీడీవో సుధాకర్ పట్నాయక్, వ్యవసాయ అధికారిణి శ్రావణ్ తేజ, రైతు సేవా కేంద్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా యూరియా బస్తాల పంపిణీ రైతులకు ధ్రువ పత్రాలు పరిశీలించి స్లిప్పు లను పంపిణీ చేశారు. అనంతరం రైతులకు స్లిప్పుల వారీగా యూరియా పంపిణీ చేయడం జరిగింది. మొత్తం ఒకరోజు 24 టన్నులు యూరియా పంపిణీ నాలుగైదు గ్రామాల రైతులకు యూరియా పంపిణీ చేశామని వ్యవసాయ శాఖ అధికారిని శ్రావణ్ తేజ అన్నారు. అనంతరం నానో యూరియా, కాంప్లెక్స్ ఎరువులు వినియోగం వలన లాభదాయంగా ఉంటుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహ సిల్దార్ ప్రేమ్ కుమార్, ఆర్. ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా : సూపర్వైజర్ శశికళ

విశాలాంధ్ర-చీపురుపల్లి: పుట్టే ప్రతి బిడ్డకు తల్లిపాలే మొదటి టీకాగా పనిచేస్తాయని చీపురుపల్లి ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ వివరించారు. చీపురుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పోషణ మహా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని విజయ కాలనీలో అంగన్వాడి సెంటర్ వద్ద తల్లులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శశికళ పాల్గొని తల్లిపాల విశిష్టత కొరకు తల్లులకు వివరించారు. తల్లి పాలల్లో ఐసి లెవెల్స్ ఎక్కువగా ఉండటం వలన ప్రతి బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తాయని సూపర్వైజర్ తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత కొరకు ఈ సందర్భంగా తల్లులకు వివరించారు. పిల్లల ఆటపాటల విద్యతోపాటు బాల్య దశ నుంచి నేర్పించవలసిన బోధన కొరకు ఈ సి సి ఈ కోఆర్డినేటర్ రమణ వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి, శశికళ ,అంగన్వాడి టీచర్ భారతి ,ఆశా వర్కర్ విజయ, తదితరులు పాల్గొన్నారు.

గరివిడి సచివాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గరివిడి: జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి గరివిడి సచివాలయంలో అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. చీపురుపల్లి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వస్తున్న సందర్భంలో మార్గమధ్యంలో సచివాలయాన్ని సందర్శించారు.ఈ తనిఖీ లో కలెక్టర్ హాజరు రిజిస్టర్లు, ప్రజా సేవల అమలు స్థితి, రికార్డుల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను జాగ్రత్తగా పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు మరింత వేగవంతంగా సేవలు అందిం చాలని, సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గరివిడి తాసిల్దార్ బంగారు రాజు కూడా పాల్గొని, కలెక్టర్ సూచనల మేరకు సిబ్బంది క్రమశిక్షణగా పని చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజల సమస్యలపై తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు.

పినతాడివాడ లో పొలంబడి

విశాలాంధ్ర-డెంకాడ: పినతాడివాడ గ్రామం లో మండల వ్యవసాయ అధికారిని టీ సంగీత అధ్యక్షతన మంగళవారం పొలం బడి కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ వరి పంటలో పొటాష్ లోపం గుర్తించడం జరిగింది. దీని నివారణకు ఒక ఎకరం పొలం కు 15 నుండి 20 కిలోలు పొటాష్ ఎరువు ను వెయ్యాలని తెలిపారు. వరి పంటలో పాముపొడ తెగులు గుర్తించడం జరిగింది. దీని నివారణకు ఒక లీటర్ నీటికి 2 మిల్లీలీటరు హెక్సాకొనజోలు మందు లేదా ఒక లీటర్ నీటికి 1 మిల్లీలీటరు ప్రోపికొనజోలు మందు ను కలిపి పిచికారి చేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ అచ్చింనాయుడు, వ్యవసాయ విస్తరణ అధికారి బి రామకోటి , గ్రామ వ్యవసాయ సహాయకులు జి రాంబాబు మరియు రైతులు పాల్గొన్నారు.

9వ జాతీయస్థాయి పికిల్ బాల్ పోటీలకు మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు జట్టు ఎంపిక

విశాలాంధ్ర-బొబ్బిలి : జమ్మూలో ఈ నెల 26వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరగనున్న తొమ్మిదవ జాతీయ స్థాయి పికిల్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు బయలుదేరింది. మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు ఆంధ్రా జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు.గత నెల విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సుజయ్ కృష్ణ రంగారావు పురుషుల విభాగంలోను అటు 50ం డబుల్స్ లో విజేతగా నిలిచి, జాతీయ స్థాయికి అర్హత సాధించారు. ఆయనతో పాటు బొబ్బిలికి చెందిన బదరి రావు 50ం సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాల్లో జమ్ము జాతీయ స్థాయి పోటీకి అర్హత సాధించారు. వీరిద్దరూ కలసి జమ్మూలో 50ం డబుల్స్ విభాగంలో తలపడనున్నారు. వీరితోపాటు రాజాం నుండి కృష్ణం రాజు, అరుణ్ జంట 50ం డబుల్స్ విభాగంలో పోటీపడనుండగా, విజయవాడకు చెందిన శ్రీధర్ 35ం సింగిల్స్ విభాగంలో జాతీయ వేదికపై సత్తా చాటేందుకు సంసిద్ధమయ్యారు. ఆంధ్రప్రదేశ్ పికిల్ బాల్ జట్టు ప్రతినిధులు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పాల్గొంటున్న క్రీడాకారులతో తలపడనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడాశాఖ, వివిధ క్రీడా సంఘాలు, అభిమానులు ఆంధ్ర జట్టుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ జట్టు, అక్కడి నుంచి జమ్మూకు పయనమైంది.

జిల్లా కలెక్టర్ ఆకస్మిక పరిశీలన

విశాలాంధ్ర-చీపురుపల్లి: జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి చీపురుపల్లి ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఆర్డీవో ఆశయ్య, డి ఎల్ డి ఓ హేమసుందరరావు, డిఎస్పి ఎస్ రాఘవులు, తాసిల్దార్ ధర్మరాజు, ఎంపీడీవో సురేష్, ఇతర అధికారులతో సమావేశమై ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. రైతులకు ఎరువుల సరఫరా సజావుగా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో వ్యవసాయానికి అవసరమైన సహకారం అందించాలని దిశానిర్దేశం చేశారు. జిల్లాలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా ప్రతి విభాగం సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం గరివిడి మేజర్ పంచాయితీ కార్యాలయం పరిశీలించారు. సకాలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ రా%శీ%సుందర్ రెడ్డి సచివాలయం సిబ్బందికి ఆదేశించారు. కొండపాలెం మేజర్ పంచాయతీ లోని సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను పరిశీలించి సిబ్బంది సమయానికి విధుల్లో హాజరై, ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, అందుతున్న సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు.వైద్య విభాగంపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, వ్యాక్సినేషన్లు, ఇమ్యూనైజేషన్ షెడ్యూల్ ప్రకారం తప్పనిసరిగా అందించాలన్నారు. గర్భిణీల పట్ల మరింత శ్రద్ధ చూపాలని, గర్భధారణ నుంచి ప్రసవం వరకు ప్రతి దశలో క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేసి, ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన మంచినీటి సరఫరా నిరంతరంగా కొనసాగాలని, ఎక్కడా నీటి కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సకల నాగమణి కి ఆదేశించారు. అదేవిధంగా సకాలంలో సర్టిఫికెట్లు జారీ చేయడం ద్వారా ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని, నాణ్యమైన, వేగవంతమైన సేవలందించడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈఐడి ప్యారి కంపెనీలో ఫైర్ అండ్ సేఫ్టీ అవగాహన

విశాలాంధ్ర-రేగిడి/రాజాం : రాజాం ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో రేగిడి ఆమదాలవలస మండలం సంకిలి గ్రామం వద్ద ఉన్న ఈఐడి ప్యారి ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రాంగణంలో సోమవారం ఫైర్ అండ్ సేఫ్టీ అవగాహన తరగతి నిర్వహించారు.ఫైర్ ఆఫీసర్ పైల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాల నివారణ పద్ధతులు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అలాగే ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, హెూసులు వాడకం, వాటి సక్రమ నిర్వహణపై సిబ్బందికి ప్రాయోగిక శిక్షణ ఇవ్వడం జరిగింది.ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ – "ప్రతి ఒక్కరూ అగ్ని భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించగలరు. సంస్థలలో ప్రతి ఉద్యోగి ఫైర్ సేఫ్టీ పరికరాల వాడకంలో నైపుణ్యం కలిగి ఉండాలి" అని సూచించారు. కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ..

పోషణ మహా కార్యక్రమం

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం మండలం పురిటి పెంట న్యూ కాలనీ రెండో సచివాలయం పరిధిలోగల వెల్నెస్ సెంటర్ నందు బుధవారం అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ రాణి హాజరై పర్యవేక్షించారు. అనంతరం ఐ వై సి ఎఫ్, తల్లిపాలు బి డ్డలకు ఇచ్చే విధానం . మరియు అనుబంధం పోషకాహారం ప్రాముఖ్యత గూర్చి తెలిపారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎం రాజేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వై. శకుంతల, కె. రాధిక , మరుపల్లి పీహెచ్సీ డాక్టర్ సాయి కృష్ణారెడ్డి, ఏ డబ్ల్యూ డబ్ల్యూ ఎస్ లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కొండ తామరపల్లి నుంచి సిరిమాను వృక్షం తరలింపు

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలం కొండతామరా వల్లి గ్రామంలో శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను వృక్షము బుధవారం సుమారు ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నాట్లు వేసిన తరువాత భూమి నుండి చెట్టును వేరుచేసి సిరిమాను ఇరుసు మానులను కొండతామరాపల్లి నుంచి విజయనగరం హుకుంపేటకు తరలించడం జరిగినది. పైడితల్లి అమ్మవారు సిరిమాను వృక్షాన్ని దర్శించుకునేందుకు దారి పొడవునా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. దారి పొడవునా రామవరం గ్రామం వరకు సినిమాను కు ఘన స్వాగతం పలుకుతూ పసుపు కుంకుమలతో అమ్మవారికి చల్లదనం చేశారు గంట్యాడ ఎస్సై సాయి కృష్ణ . గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మండల జంతు సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-జామి: మండలంలో అక్రమ పశురవాణా, అక్రమ పశువుల సంత నిర్వహణ జోరుగా సాగుతున్నందున వెంటనే మండల జంతు సంక్షేమ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమైక్య రాష్ట్ర కార్యదర్శి కేదార శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ విషయమై బుధవారం జామి తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ కృష్ణంరాజు కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల నెంబర్. 44 ను అనుసరించి ప్రతి 3 నెలలకు ఒకసారి మండల జంతు సంక్షేమ కమిటీ సమావేశం ఏర్పాటు చేయవలసి ఉండగా గత 3 సంవంత్సరాలుగా ఎటువంటి సమావేశాలు ఏర్పాటు చేయ లేదన్నారు.దీని వలన మండలం లో పశువుల అక్రమ రవాణా, ఆవుమాంసం విక్రయాలు,కోడి, గొర్రె ఎడ్ల పందాలు లొట్లపల్లి లో జంతువు మరియు పశువుల సంతలు అక్రమంగా, దొంగతనంగా జరుగుతున్నప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వారి లంచగొండి తనానికి నిదర్శనం అన్నారు. అలాగే పాఠశాలలో కైండ్ నెస్ క్లబ్ లు ఏర్పాటు జరగడం లేదంటున్నారు. తక్షణం సమావేశం ఏర్పాటు చేయాలని లేని పక్షం లో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు సియ్యాదుల శ్రీనివాసరావు, భీమపల్లి సంధ్యారాణి, సాహినీ రేణుక, తాలాడ పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ కేంద్రాలను పరిశీలించిన సీఈవో

విశాలాంధ్ర-దత్రాజేరు : మండలంలోని చినకాద గ్రామంలో చెత్త నుండి సంపద సేకరణ కేంద్రాలను జిల్లా పరిషత్ సీఈవో బి వి సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. గ్రామాల్లో చెత్త శాఖ ఎట్లా చేస్తున్నారు. సిబ్బంది సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అన్న విషయాలపై ఆరా తీశారు. వేదన దృశ్య పంచాయతీ కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వర్తించాలని పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీజన్ దృష్టియా కాచి చల్లార్చిన నీరు త్రాగేలా గ్రామాల్లో దండోరా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అలరించిన కనకమహాలక్ష్మి గాత్ర సంగీతకచేరి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ఉత్తరాంధ్రప్రజల ఆరాధ్యదైవం శ్రీపైడితల్లి అ ఉన్నమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా పట్టణం లోని చదురుగుడి వద్ద సాంస్కృతిక కళావేదికపై బుధవారం మహా ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాల అధ్యాపకులు ఎ.కె.మహాలక్ష్మీ గాత్ర సంగీతకచేరి భక్తులను అలరించింది. కచేరిలో ముందుగా పైడితల్లి అమ్మవారిని స్తుతిస్తూ అమ్మా మా పైడితల్లి బంగారుతల్లి, జయజయజననీ, ననుబ్రోవవచ్చిన గాయత్రి, హిమగిరితనయే, అదిగోఅదిగదిగో, గోవిందా గోవిఃదాయని పిలవరే కీర్తనలు గానంచేసారు. సాయి వయోలిన్, వెంకటరావు మృదంగంతో సహకరించారు.

చెత్త సేకరణ గురించి అవగాహన

డిఎల్‌పిఓ శిరీష రాణి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: చెత్త సేకరించే విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని విజయనగరం డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్ శిరీష రాణి తెలిపారు. బుధవారం మండలంలోని కిత్తన్నపేట, శ్రీరాంపురం గ్రామపంచాయతీలలో విస్తృతంగా పర్యటించి చెత్త సేకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ శిరీష రాణి మాట్లాడుతూ తడి, పొడి చెత్త సేకరణ వేరు చేసి ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. చెత్త సేకరణ వద్ద వర్మీ కంపోస్టు తయారుచేసి విషయమై పంచాయతీ కార్యదర్శులకు, పారిశుధ్య కార్మికులకు సూచనలు జారీ గారి చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున గ్రామాలలో పారిశుద్ధ్య మెరుగుపరచాలని ప్రతిరోజూ ప్రజలకు నీటి శుద్ధి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె వి ఎస్ ఎస్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సైలజ సర్పంచులు డి వెంకటరావు,, వీ సావిత్రి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాలవలసలో స్వస్థ్ నారీ స్వశక్తి

విశాలాంధ్ర-గుర్ల : స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం బుధవారం పాలవలస గ్రామంలో ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి కె. శ్రీధర్ మహిళల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల్లో రక్తహీనత నివారణ, తల్లి శిశు సంరక్షణ, గర్భిణీ బాలింతలకు సమతుల్య ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్యకర జీవనశైలి, వ్యాధుల నివారణ, మానసిక ఆరోగ్య కౌన్సిలింగ్, ఆత్మవిశ్వాసం పెంపు వంటి అంశాలను వివరించారు. అలాగే రక్తపోటు, మధుమేహం , నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. వయోవృద్ధులు, కిషోర్ బాలికల ఆరోగ్య పరీక్షలు, మానసిక వైద్య సేవలు, ఆయుష్ సేవలు అందించారు కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బూర్లె శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా తదితరులు పాల్గొన్నారు.

జమ్మూకు బయలుదేరిన ఏపీ పికిల్ బాల్ జట్టు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: జమ్మూలో ఈ నెల 26వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరగనున్న తొమ్మిదవ జాతీయ స్థాయి పికిల్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు బయలుదేరింది. జట్టుకు మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు నాయకత్వం వహిస్తున్నారు. గత నెల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సుజయ్ కృష్ణ రంగారావు పురుషుల విభాగంలోనూ, 50ం డబుల్స్‌లోనూ విజేతగా నిలిచి జాతీయ స్థాయికి అర్హత సాధించారు. బొబ్బిలికి చెందిన బదరి రావు కూడా 50ం సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాల్లో అర్హత సాధించగా, ఆయనతో కలిసి రంగారావు 50ం డబుల్స్‌లో జమ్మూలో పోటీపడనున్నారు. ఇక రాజాం నుండి కృష్ణం రాజు-అరుణ్ జంట 50ం డబుల్స్ విభాగంలో తలపడనుండగా, విజయవాడకు చెందిన శ్రీధర్ 35ం సింగిల్స్ విభాగంలో జాతీయ వేదికపై పోటీకి సిద్ధమయ్యారు. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల నుంచి పాల్గొంటున్న క్రీడాకారులతో పోటీపడనున్న ఆంధ్ర జట్టుకు రాష్ట్ర క్రీడాశాఖ, క్రీడా సంఘాలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. డిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్ర జట్టు, అక్కడి నుంచి జమ్మూకు ప్రయాణమైంది.

ఎమ్మెల్యే పరామర్శ



విశాలాంధ్ర-రాజాం: మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ రాజాం టౌన్ 10వ వార్డు కొండక వీధి కాటం శ్రీను(అగ్గి శ్రీను) నాన్న కాటా0 అప్పారావు ఇటీవల కాలంలో మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో రాజాం నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

౦ంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టిను కలిసిన జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎఆర్ దామోదర్ విశాఖపట్నం రేంజ్ కార్యాలయంలో రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టిను మర్యాద పూర్వకంగా కలిసి, పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐపీఎస్ కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను నియంత్రించాలని, మహిళల భద్రతకు చర్యలు చేపట్టాలని, సైబర్ నేరాల నియంత్రణ పట్ల ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, రహదారి ప్రమాదాల నియంత్రణపై దృష్టి పెట్టాలని సూచించారు.

దీర్ఘకాల అద్దె బకాయిలను ఉపేక్షించబోము

సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు

విశాలాంధ్ర-విజయనగరం :నగరపాలక సంస్థ ఆధీనంలో ఉన్న దుకాణాల దీర్ఘకాల అద్దె బకాయిలను ఉపేక్షించబోమని సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు అన్నారు. బుధవారం ఐడిఎస్ఎంటి, న్యూ ఐడియస్ ఎంటి షాపింగ్ కాంప్లెక్సులో అద్దె బకాయిలు ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి తక్షణమే అద్దెలు చెల్లించాలని పట్టుబట్టారు. అధిక మొత్తంలో బకాయి ఉన్న దుకాణాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ అధీనంలో ఉన్న దుకాణాల అద్దె లను సకాలంలో చెల్లించాలని అన్నారు. ఇప్పటికే బకాయి ఉన్న వాటికి నోటీసులు జారీ చేసామన్నారు. అయినా స్పందించకపోవడంతో సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా స్పందించి బకాయిలను త్వరితగతిన చెల్లించాలని చెప్పారు. లేని ఎడల దుకాణాలకు వేలం ద్వారా ఇతరులకు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) డే సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు జరిపి, విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. కేశవరావు చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ %-% "దేన్ని ఆశించకుండా సేవా కార్యక్రమాలు చేయడమే ఎన్ఎస్ఎస్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి.ఓలు పి. భాస్కరరావు, చల్లా శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ కే. వాసుదేవరావు, డాక్టర్ ప్రభాకర్ రావు, డాక్టర్ ఆర్. శ్రీలక్ష్మి, ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ జి. ఈరన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థులు అప్పలరాజు, దివ్య, లక్ష్మణ్ తో పాటు అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి అనూహ్యస్పందన

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో స్థానిక పీహెచ్సీ కేంద్రం ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి 351 మంది రోగులు హాజరయ్యారు. ఉదయము నుండి బారులు తీరారు. ఈ మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ ఎన్.వెంకట్ నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ జి.ఆనంద్, వై సర్పంచ్ ఎం.శంకర్రావు, మాజీ సర్పంచ్ బి.భాస్కరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ మహిళలు ఎక్కువ మంది ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్యాధికారులు డాక్టర్ రెడ్డి స్వాతి, డాక్టర్ పెద్దింటి వంశీకృష్ణ, మరియు ప్రత్యేక డాక్టర్లు డి నవీన్ కుమార్, అనూహ్య, ఆయుష్ వైద్యాధికారిణి ఉమాదేవి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లపై అవగాహన మరియు పరీక్షలు నిర్వహించారు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఎస్.వసంతరావు కంటి శస్త్ర చికిత్సలు కొరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రికి 25 మంది ఆపరేషన్ నిమిత్తం పంపించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి శ్రీదేవి, ఏఎన్ఎంలు అన్నామలై, ప్రభావతి పాల్గొన్నారు.

కోడూరులో వైద్య శిబిరం

విశాలాంధ్ర - గరివిడి : స్వశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా కోడూరు గ్రామంలో ఆరోగ్య శిబిరం ఘనంగా జరిగింది. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గేదెల ఆదినారాయణ, వైస్ సర్పంచ్ గేదెల శంకర్, ఎంపీటీసీ గౌడ సన్యాసి, మాజీ సర్పంచ్ అడపా సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ ఎలుకల ఎంకినాయుడు, ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి, డాక్టర్ సాయికిరణ్, సిహెచ్ఓ శివప్రసాద్, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలతో పాటు గ్రామ ప్రజలకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా 172 మందికి రక్త పరీక్షలు చేపట్టారు. అభియాన్‌లో భాగంగా మరిన్ని గ్రామాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని అధికారులు తెలిపారు.

వైఎస్ జగన్ కలిసిన రాజాం ఇన్చార్జి డాక్టర్ రాజేష్

విశాలాంధ్ర-రాజాం : తాడేపల్లి కేంద్ర కార్యాలయం నందు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వైఎస్ఆర్సీపీ విస్తృత స్థాయి సమావేశంలో రాజాం ఇన్చార్జి డాక్టర్ రాజేష్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఉన్నారు.

మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మహిళల ఆరోగ్యంపై హెల్త్ టాక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మహిళల రిప్రొడక్టివ్ హెల్త్‌పై ప్రత్యేక హెల్త్ టాక్ నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. పి.నవీనా, అసిస్టెంట్ ప్రొఫెసర్, మహారాజా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మహిళల రిప్రొడక్టివ్ హెల్త్, హెచ్పీవీ వ్యాక్సిన్, మహిళల ఆరోగ్య పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. డా. వాసవిక, పీజీ స్టూడెంట్, మిమ్స్, పీసీఓడీ పై వివరాలు అందించారు. కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాజ సేవలో ముందుండాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రోటరీ సంస్థ ద్వారా సమాజానికి సేవ చేసేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని రోటరీ పూర్వపు గవర్నర్ ఆర్.కె.జైన్ పిలుపునిచ్చారు. రోటరీ ఇంటర్నేషనల్ అవార్డు పొందిన సందర్భంగా బుధవారం స్థానిక కొత్తగ్రహారం లో ఉన్న రోటరీ కమ్యూనిటీ హాలు లో రోటరీ ప్రతినిధులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జైన్ మాట్లాడుతూ రోటరీ సంస్థ ద్వారా విజయనగరం పట్టణానికి ఎనలేని సేవలు అందించే అవకాశం దక్కిందన్నారు. రోటరీ ప్రతినిధులు మాట్లాడుతూ విజయనగరం పట్టణంలో 25 రక్షిత నీటి పథకాల నిర్మాణం, స్వర్గధామం నిర్మాణం, వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం బెంచ్ థాన్ ప్రాజెక్ట్, రోటరీ బ్లడ్ బ్యాంక్ నిర్మాణం వంటి సమాజానికి విస్తృత సేవలు అందించిన ప్రాజెక్టు ల నిర్మాణం లో ఆర్.కె.జైన్.కీలక భూమిక వహించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు డాక్టర్ తిరుమల ప్రసాద్, డాక్టర్ కృష్ణ శాంతి, డాక్టర్ మంచు కుమార స్వామి, డాక్టర్ వెంకటేశ్వరరావు, పద్మ కుమారి, మాటూరు మురళి కృష్ణ, సూర్య లక్ష్మి, రాధికా రాణి, సుధాకర్, జ్యోతి బచావత్, నీతా విజ్వానీ తదితరులు పాల్గొన్నారు. రోటరీ ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

పౌష్టికాహార ఆవశ్యకతపై అవగాహన

విశాలాంధ్ర - శృంగవరపుకోట : స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాం ఐసిడిఎస్ ఎస్ కోట ప్రాజెక్టు కొట్టాం సెక్టార్ ఆధ్వర్యంలో మండలంలోని ధర్మవరం గ్రామ సచివాలయంలో బుధవారం గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా కొట్టం పీహెచ్సీ డాక్టర్ లావణ్య మాట్లాడుతూ. గర్భిణీ, బాలింతలకు, పౌష్టికాహారం అవశ్యకత గురించి స్త్రీశక్తి గురించి గర్భిణీలు, బాలింతలు తల్లులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భముగా గ్రామ సచివాలయంలో పౌష్టిక ఆహారం స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమునకు ధర్మవరం సర్పంచ్ సన్యాసయ్య, వైద్య సిబ్బంది సి.హ్.ఓ వేణుగోపాల్, న్యాయవాది కామేశ్వరరావు, లగుడు తిరుపతి, పైడితల్లి, సిబ్బంది హెచ్‌వీ రమణమ్మ ఉదయలక్ష్మి, విజయ, రామకృష్ణ దాలి నాయుడు ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు..

ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో, ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు వేడుకలు జరిగాయి. పర్యాటక రంగం ద్వారా సుస్థిర మార్పును సాధించాలనే లక్ష్యంతో, సెప్టెంబర్ 23, 24 తేదీల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. పోటీలతో ఉత్సాహం నింపిన మొదటి రోజు సెప్టెంబర్ 23న, విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి వివిధ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో స్లో సైకిల్ రేస్, పోస్టర్ పోటీ, మరియు వేస్ట్ టు వండర్స్ వంటివి విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీలు పర్యావరణ పరిరక్షణ, సృజనాత్మకతపై అవగాహనను పెంచేవిగా నిలిచాయి. బుధవారం దీప ప్రజ్వలనతో ప్రధాన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా యూనివర్సిటీలోని ప్రముఖులు పర్యాటక రంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతాప్ కేశరి దాస్ మాట్లాడుతూ, పర్యాటకం స్థానిక సమాజాలను బలోపేతం చేస్తుందని, బాధ్యతాయుతమైన పద్ధతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. యూనివర్సిటీ లైబ్రేరియన్ డా. శంకర్ రెడ్డి కోలే, పర్యాటకం ద్వారా సాంస్కృతిక మార్పు, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతాయని నొక్కి చెప్పారు. ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా, రిజిస్ట్రార్ మరియు టూరిజం విభాగాధిపతి, మాట్లాడుతూ, భవిష్యత్ పర్యాటక నిపుణులను సుస్థిర దృక్పథంతో తయారు చేయడం ద్వారా ఈ రంగం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో డా. అప్పాసాబా, డా. కుసుమ్, డా. గంగునాయుడు మండల వంటి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చివరిగా, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు.

సీతం, జేఎన్టీయూ గురజాడ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సీతం కళాశాల, జేఎన్టీయూ గురజాడ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి. రాజ్యలక్ష్మి, రిజిస్ట్రార్ డాక్టర్ జి. జయసుమ, జేఎన్టీయూ- జీవీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. రాజేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ మణికుమార్, జిల్లా నోడల్ ఆఫీసర్ ఎన్. సతీష్ కుమార్, సీతం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.వి.ఎస్.రాజు హాజర య్యారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన జీవనం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విశ్వవిద్యాలయంలో 100 ఔషధ మొక్కలను నాటారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ విలువలు లక్ష్యాలను గ్రహించి సమాజానికి నిస్వార్థంగా సేవలను అందించాలని కోరారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ జి. జయసుమ ప్రసంగిస్తూ, యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఎన్.ఎస్.ఎస్ పాత్రను, ఎన్.ఎస్.ఎస్. దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో చురుకైన పాత్ర పోషించిన సీతం ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. సతీష్ కుమార్, ఎన్వీఎస్. రాజు , ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లను అభినందించారు.

లెండిలో ముగిసిన ఏఐసీటీఈ అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని జొన్నాడలోని లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ)-అటల్ అకాడమీ సహకారంతో నిర్వహించబడిన ఆరు రోజుల జాతీయ స్థాయి అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం (ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్-ఎఫ్‌డిపి) ముగిసింది. అధునాతన మానవ-రోబోట్ సహకారం, డిజిటల్ సాంకేతికతల ద్వారా శక్తివంతమైన స్మార్ట్ తయారీ - వికసిత్ భారత్ వైపు ఒక అడుగు" అనే అంశంపై కార్యక్రమం ముగిసింది. పారిశ్రామిక విప్లవం 4.0, మానవ-రోబోట్ సహకారం, డిజిటల్ ప్రతిరూపాలు (డిజిటల్ ట్విన్స్), కృత్రిమ మేధస్సు, వీఆర్/ఏఆర్, సృష్టిశీల కృత్రిమ మేధస్సు (జనరేటివ్ ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతల ఉపయోగం, రాబోయే కాలంలో వాటి వినియోగం ద్వారా వివిధ పరిశ్రమలలో వచ్చే ఉత్పాదకతలోని మార్పులకు ధీటుగా విద్యావ్యవస్థలో కాబోయే ఇంజనీర్లను తీర్చిదిద్దే అధ్యాపకులను ప్రేరేపించే దిశగా ఉపన్యాసాలు అందించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డా.సతీష్ పుజారి (ప్రొఫెసర్ & విభాగాధిపతి, మెకానికల్ ఇంజినీరింగ్), కో-సమన్వయ కర్తగా డా. ఐ.అనిల్‌కుమార్ వ్యవహరించగా, కళాశాల చైర్మన్ పి.మాధుసుదనరావు, వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె. శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ డా.వి.వి. రామారెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ డా. హరి బాబు తమ్మినేని, డా. వి. అంజి రెడ్డి సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

స్వస్తి నారీ స్వశక్తి అభియాన్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-మెంటాడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తి నారీ స్వశక్తి అభియాన్ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగకరమని, దీన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లోకప్రియ సూచించారు. బుధవారం ఆగూరు గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ లోకప్రియ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు మరియు ఇతర మహిళలు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఆగూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో సుమారు 111 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించామని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు, బీపీ, షుగర్ ఉన్నవారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తున్నామని డాక్టర్ లోకప్రియ వివరించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ సత్యనారాయణ, ఏ.ఎన్.యమ్, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది, మహిళలు, గ్రామపంచాయతీ పెద్దలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు వంగపల్లిపేట వాసి ఎంపిక

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో గల వంగపల్లి పేట గ్రామానికి చెందిన రెడ్డి లక్ష్మీ నాయుడు అనే యువకుడు జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపిక కావడం పట్ల స్థానిక నాయకులు, గ్రామస్తులు ఆయనను ప్రశంసిస్తున్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు లక్ష్మణ్ నాయుడును ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం ఎచ్చర్ల ట్రిబుల్ఐటీ ఆంగ్ల ఉపాధ్యాయుడుగా రెడ్డి లక్ష్మీనాయుడు విధులను నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు లక్ష్మంనాయుడు బాడీ బిల్డింగ్ పోటీ ల లో ఎన్నో బహుమతులు సంపాదించి చీపురుపల్లికి ఆదర్శంగా నిలిచారని ఈ సందర్భంగా వల్లి రెడ్డి శ్రీనివాస నాయుడు కొనియాడారు. గతంలో బీమాస్ జిమ్ము ద్వారా యువతను ఎంతగానో బాడీ బిల్డింగ్ లో తీర్చిదిద్దారు అన్నారు. లక్ష్మనాయుడును ఆదర్శంగా తీసుకొని యువత శారీరకంగా, మానసికంగా ఫిట్‌గా ఉండాలని సూచించారు. ఈనెల 14న విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షనీయమని ఈ సందర్భంగా వలి రెడ్డి ప్రశంసించారు. జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు డిసెంబర్ 14 ,15 ,తేదీలలో చండీగఢ్లో నిర్వహించినట్లు పోటీలకు అర్హత సాధించిన లక్షణం నాయుడు వివరించారు. జాతీయస్థాయిలో చీపురుపల్లి ప్రాంత పేరును నిలబెట్టుటకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా లక్ష్మీనాయుడు వివరించారు. పోటీలో పాల్గొనడానికి వెళ్లనున్న లక్ష్మంనాయుడుకు వలిరెడ్డి శ్రీనివాస నాయుడుతో పాటు వైస్సార్సీపీ నాయకులు అలిగి శ్రీను, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, ప్రభాత్ కుమార్, యమ్.కృష్ణ, గెరిడి రామా రావు, డబ్బాడ ఆనంద్, వెంకీ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక స్వావలంబన కోసమే పి4 విధానం

విశాలాంధ్ర -విజయనగరం: ఆర్థిక స్వావలంబన చేకూర్చే విధంగా ప్రభుత్వం పి4 విధానాన్ని అమలు చేస్తుందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పేర్కొన్నారు. బుధవారం కార్యాలయంలో పి4ను మరింత సమర్థవంతంగా అమలు చేసే విధానంపై వెల్ఫేర్, శానిటేషన్, ఉమెన్ ప్రొటెక్షన్, హెల్త్, ఎడ్యుకేషన్ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా %ు%4 అమలుపై విధివిధానాలను విశిధపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ఆర్థిక సాధికారతకై ప్రభుత్వం పి4 విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటివరకు జరిగిన సర్వేలో విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలో 3,760 బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. వివిధ రూపాలలో సహాయాన్ని అందించేందుకు 299 మంది మార్గదర్శకులు ముందుకు వచ్చారన్నారు. ఒక్కొక్క మార్గదర్శి 5 కుటుంబాలను దత్తత తీసుకున్నారని అన్నారు. ఇప్పటివరకు 1,363 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని, ఇంకా 2,397 కుటుంబాలను దత్తత తీసుకోవాల్సిందన్నారు. మార్గదర్శులు చైతన్యవంతులై మిగిలిన వారిని బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయాలన్నారు. ఆర్థిక ,ఆర్థికేతర అవసరాలను సమకూర్చి ఆదర్శంగా నిలవాలన్నారు. ఇక నుండి సచివాలయ కార్యదర్శులు మార్గదర్శులు, బంగారు కుటుంబాలకు అనుసంధాన కర్తలుగా మాత్రమే వ్యవహరించే విధంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ శిక్షణ శిబిరంలో టిపిఆర్ఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో సోమలింగాపురం గ్రామం తన నివాసములో బుధవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కోట్ల వెంకట్రావు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, యువ నాయకులు బూర్లే నరేష్ కుమార్, మండల ఉపాధ్యక్షులు హరిబాబు, కె ఎస్ఆర్కే ప్రసాద్ (రాము) వైయస్సార్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్, వైయస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సిరువూరు వెంకటరమణ రాజు(పెదబాబు) కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు,అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కోడూరులో మహా అన్నదానం

విశాలాంధ్ర-గరివిడి : కోడూరు గ్రామంలో శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా రామ మందిరం వద్ద భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక దాతలు కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం అందజేయగా, వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మీసాల రాజినాయుడు మాట్లాడుతూ శరన్నవరాత్రి పర్వదినాలలో భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యఫలదాయకమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

ఎమ్మెల్యేతో భేటీ అయిన "పీపుల్ స్టార్"

విశాలాంధ్ర-రాజాం : రాజాం టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌ను "పీపుల్ స్టార్" ఆర్.నారాయణ మూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. తన స్వీయ దర్శకత్వంలో తీసిన తాజా చిత్రానికి ఎమ్మెల్యే చూపిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్.నారాయణ మూర్తిని ఎమ్మెల్యే కోండ్రు అభినందించారు. హంగులు, ఆర్భాటాలకు దూరంగా, సాధారణ మనిషిలా జీవిస్తూ, తన సినిమాల ద్వారా సమాజానికి స్ఫూర్తి నింపుతున్నారు" అని ప్రశంసించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని సామాజిక స్పృహ కలిగిన చిత్రాలను ప్రేక్షకులకు అందించాలని ఆకాంక్షించారు.

పీ4 సర్వేపై సచివాలయం సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం అన్ని సచివాలయాల సిబ్బందికి స్వర్ణాంధ్ర2047-పీ4 సర్వే కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇన్చార్జి ఎంపీడీవో డివి రమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాలకు విచ్చేసిన సచివాలయం సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ మహేష్ శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీ4 పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించి వారిని బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దే బాధ్యత సచివాలయం సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి నీలిమ ఉన్నారు.

గాయత్రీ దేవిగా కనకమహాలక్ష్మి అమ్మవారు

విశాలాంధ్ర-చీపురుపల్లి : దేవీ నవరాత్రులు మూడవ రోజు సందర్భంగా చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారు శ్రీ గాయత్రి దేవిగా బుధవారం నాడు అలంకరించబడ్డారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఉద్యోగులు స్థానిక భక్తులు అమ్మవారికి కుంకుమ పూజలు చండీ హోమం నిర్వహించి ఘనంగా సేవలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి కనకమాలక్ష్మి ఆలయ కమిటీ నిర్వాహకులు కార్యదర్శి బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిరిమాను చెట్టును దర్శించిన సిరమ్మ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గంట్యాడ మండలం, కొండతామరపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పైడితల్లమ్మ సిరిమాను ఉత్సవంలో భాగంగా సిరిమాను చెట్టును ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సీ.పీ.జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తెచిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ బుధవారం దర్శించుకుని సిరిమానుకు పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ పూజారి స్వాగతం పలికి, తదనంతరం వేద పండితులు ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ పైడితల్లమ్మ చల్లని కరుణ ఉత్తరాంధ్ర ప్రజల పై ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ఉండాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండల కేంద్రంపరిధిలోగల శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ సిహెచ్ తిరుపతిరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ మాట్లాడుతూ సేవ దృక్పదంగా భావించిన వారు మాత్రమే ఇందులో పాల్గొనలని కోరారు ఈ కార్యక్రమంలో టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ విద్యార్థుల విద్యార్థులు వాలంటీర్స్ హాజరయ్యారు.

మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో అక్షరాస్యతపై అవగాహన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో 24 సెప్టెంబర్ 2025 ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా పూల్ బాగ్ కాలనీలో విద్యార్థులు, విద్యార్థినులు అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం చేపట్టారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు చదువు రేపటి వెలుగనే నినాదంతో విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

పశువులకు గాలికుంటు టీకాలు

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ మండల పరిధిలోని గుణుపూరుపేట గ్రామంలో మంగళవారం పశు వైద్యాధికారి దినేష్ పర్యవేక్షణలో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. కార్యక్రమానికి మండల జనసేన పార్టీ కోఆర్డినేటర్ పైల శంకరరావు, పైల శ్రీను, విష్ణు, అప్పలరాజు, డెంకాడ పశువైద్యాధికారి డా. దినేష్, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

విశాలాంధ్ర-మెరకముడిదాం : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం తల్లిపాల లో వ్యాధినిరోధక శక్తి ఉంటుంది.ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు కొనసాగిస్తూ ఆరునెలల పూర్తి అయిన వెంటనే అనుబంధ పోషకాహారం ఇవ్వాలి.అనుబంధ పోషకాహారం ఇవ్వడం వలన బిడ్డ ఎదుగుదల అభివృద్ధి చెందుతుందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షరాలు తాడ్డి శ్రీదేవి అన్నారు.బుధవారం మండలంలో గల గర్భాం పి.హెచ్.సి ఆవరణలో స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తక్కువ ఖర్చుతో కూడుకున్న ఆహార పథకాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్లో రాగులు నువ్వులు,స్థానికంగా లభించే ఆహార పదార్థాలు, ఆకుకూరలు తదితర పోషకాలు గల పదార్థాలను ఎగ్జిబిషన్ గా పెట్టారు. ఈ పదార్థాల్లో ఉన్న పోషకాలను తల్లులుకు గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగనవాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం

చిన్నారులకు ఎంత ఆరోగ్యం

సీడీపీఓ జాగాన విజయలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: మండల మరియు పట్టణ పరిధిలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన పోషణ మహా కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది. పోషన్ మహా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని మెట్టవలస సచివాలయంలో సీడీపీఓ జాగాన విజయలక్ష్మి తల్లులతో మాట్లాడుతూ తల్లి గర్భం దాలిచిన నుండి బిడ్డకు రెండు సంవత్సరాలలోపు పిల్లలకు తీసుకోవలసిన ఆహార అలవాట్లకు పై చేపట్టిన అవగాహన సదస్సు కు విశేష స్పందన లభించింది. చిన్నారులకు ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడి కేంద్రాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని ఇవ్వాలని కోరారు. అనంతరం ఆహార పదార్థాలు స్టాల్ ను సందర్శించారు . ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పి మాధవ్ .మెడికల్ ఆఫీసర్ వంశీ , హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళు అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.శివడ వలస లో జరిగిన కార్యక్రమం గ్రామ సర్పంచ్ సెక్టార్ సూపర్వైజర్ వై రాజు అంగన్వాడీ కార్యకర్తలు స్టాల్ ఏర్పాటు చేసిరి తల్లులు. పెద్దలు పాల్గొన్నారు.

జిన్నాంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని జిన్నాం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రైతులను అన్నదాతలందరినీ ఆధునిక పద్ధతుల వైపు రావాలని కోరారు. ఆత్మ సౌజన్యంతో డ్రోన్ ద్వారా పురుగుమందు పిచికారి చేసే విధానాన్ని రైతులకు ప్రదర్శించారు. ఆధునిక పద్ధతులు అవలంబించడం ద్వారా ఖర్చు తగ్గించి అధిక దిగుబడులు సాధించవచ్చునని అప్పుడే శ్రమ, ఖర్చు తక్కువ అయ్యే ఆధునికత వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గల్లంతైన యువకుడికై ఎస్డిఆర్ఎఫ్ బృందం గాలింపు

24 గంటలు గడిచినా ఆచూకీ లేని చల్ల కృష్ణ

విశాలాంధ్ర-మెంటాడ : మెంటాడ మండలంలో నిన్న కురిసిన భారీ వర్షాల కారణంగా చంపావతి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ క్రమంలో మెంటాడ గ్రామానికి చెందిన యువకుడు చల్ల కృష్ణ నదిని దాటే ప్రయత్నంలో గల్లంతయ్యాడు. విషయం తెలిసిన వెంటనే ఎస్డిఆర్ఎఫ్ 5వ బెటాలియన్‌కి చెందిన 15మంది సిబ్బంది రిజర్వ్ ఎస్ఐ కె. భాస్కర్ రావు ఆధ్వర్యంలో సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. స్థానిక పోలీసు అధికారులు, యం.ఆర్.ఓ అరుణ కుమారి, యం.పి.డి.ఓ భానుమూర్తి, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. 24 గంటలు గడిచినా యువకుడి ఆచూకీ దొరకకపోవడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మెగా డీఎస్సీ లో ఎంపికైన ఉపాధ్యాయులకు

నియామక పత్రాల అందజేత

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మెగా డీఎస్సీ లో ఎంపికైన ఉపాధ్యాయులకు నియామక పత్రాల అందజేత కార్యక్రమం సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన ఓ స్టార్ పాఠశాల నుండి సుమారు 36 బస్సులలో 696 మంది సభ్యులు వారికి సహాయకారిగా వారి కుటుంబం నుండి ఒకరు చొప్పున మరియు 20 మంది ఎస్కార్ట్ ఆఫీసర్లు 12 మంది మెడికల్ ఆఫీసర్లు, ఒక్కొక్క బస్సుకు ఇద్దరు స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) చొప్పున మరియు ప్రతి బస్సుకు ఒకరు చొప్పున పోలీసు సిబ్బంది అందరూ కలిపి 1600 మంది నేడు జరగబోవు ముఖ్యమంత్రి చేతుల మీదగా నియామక పత్రాల అందజేత కార్యక్రమంనకు బయలుదేరడమైనది. ఈ కార్యక్రమానికి డిఆర్ఓ శ్రీనివాసమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని డీఈఓ మాణిక్యం నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి రామారావు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు వంగర మండల పరిషత్ కు పూర్తి స్థాయి ఎంపిడిఓ...

విశాలాంధ్ర-వంగర : ఎట్టకేలకు 2 ఏళ్ల అనంతరం వంగరమండల పరిషత్ కు పూర్తి స్థాయి ఎంపిడిఓను నియమించారు. గత రెండు సంవత్స రాలుగా ఇంచార్జీ ఎంపిడిఓలతో ఎంపిడిఓకార్యాలయంను నడిపిస్తూవచ్చారు. నేటి తో ఇంచార్జీ ఎంపిడిఓల స్థానే పూర్తి స్థాయి మండల పరిషత్ అభివృద్ధిఅధికారిని నియమిం చారు.బుధవారం నూతన పూర్తిస్థాయిఎంపిడిఓగా టి. రాజరావు బాధ్యతలుచేపట్టారు. ఈయన శ్రీకాకు ళం జిల్లా నందిగాం మండలంలో ఈ ఓ పిఆర్డిగా పనిచేసి పదోన్నతి పైన వంగర ఎంపీ డీవో గా ఇక్కడ నియమితులయ్యారు. వంగర ఇంచార్జీఎంపిడిఓగా పనిచేసినరఘునాథాచారిని వంగర నుంచి విజయనగరం జిల్లా సీఈఓకార్యాలయంలోజిల్లా సెక్షన్ ఆఫీసర్ గా బదిలీ పై నియమితులయ్యారు. కొత్త ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన రాజా రావును ఈ రోజు వరకూ వంగరఎంపిడిఓగా పనిచేసిన రఘునాథాచారి,మండల పంచాయతీ అధికారి కెల్ల రామారావు, మండల పరిషత్సిబ్బంది, మండల పంచాయతీ సెక్రటరీలుఆయనికి బోకెలను అందజేసిసత్కరించారు.

సినిమాను తరలింపులో అంతరాయం

విశాలాంధ్ర-గంట్యాడ : శ్రీ పైడితల్లి అమ్మవారి సినిమాను కొండతామరాపల్లి నుంచి విజయనగరం ఎడ్ల బండి పై తరలిస్తుండగా నరవ రామవరం మధ్యలో హైవే బ్రిడ్జి దగ్గర బండి రేకు విరిగి కొంత సమయము అంతరాయం ఏర్పడింది. మరలా మరొక చక్రము మార్చి సినిమాను విజయనగరం తరలించారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి



విశాలాంధ్ర-కె.కోటపాడు : అన్ని దానాల కన్నా రక్తదానమే ముఖ్యమైనదని, రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని జిల్లా హాస్పిటల్ ఎన్.టి.అర్.బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉప్పాడ రమేష్ అన్నారు. బుధవారం ఎన్.ఎస్.ఎస్. ఫౌండేషన్ డే సందర్భంగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంను పురస్కరించుకొని అయ్యన్న విద్యా సంస్థలలో విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీంతోపాటు జూనియర్, డిగ్రీ కాలేజీల విద్యార్థులు స్వచ్ఛందంగా రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మీరు దానంచేసిన రక్తం ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడుతుందన్నారు.జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా కాలేజ్ క్యాంపస్ లో సి.హెచ్.సి. సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీలక్ష్మీ, డాక్టర్ రమేష్, డాక్టర్ ఖాశీం మొక్కలు నాటారు. రక్త దానం చేసిన అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీంను,జూనియర్, డిగ్రీ కాలేజీల విద్యార్థులను ప్రసంశించారు. కార్యక్రమాల్లో ఎన్. ఎస్. ఎస్. పీఓలు సీమసురు రమణ, గాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు-వైద్య సేవలు

విశాలాంధ్ర-రాజాం: స్వచ్ఛతః హి సేవ కార్యక్రమంలో భాగంగా నేడు రాజాం మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దీర్ఘకాలిక వైద్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహం, టీబీ, క్యాన్సర్, మూర్ఛ వ్యాధి, ఆయాసం, కంటి చికిత్స, రక్త హీనత, మొదలగు సుమారు 60 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆదర్శ నగర్ యుపిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమీషనర్ జె.రామ అప్పలనాయుడు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటే రాజాం శుచి శుభ్రతగా ఉంటుందని,పారిశుద్ధ్య కార్మికులు క్రమం తప్పకుండా ప్రతీ మూడు నెలలుకు ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని, బీపీ, షుగర్ మొదలగు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తగు జాగ్రతలు తీసుకోవాలని,అన్ని రకాల పరీక్షలు, మందులు ఉచితంగానే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ఆరోగ్యమే మహాభాగ్యం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్,శానిటరీ సూపర్వైజర్ జయరాజ్,ల్యాబ్ టెక్నీషియన్ సింహాచలం, హరి క్రిష్ణ, స్టాఫ్ నర్స్ దేవి, ఫార్మాశిస్ట్ శాంతి, కంప్యూటర్ అపరేటర్ రాంబాబు, హెల్త్ అసిస్టెంట్ రాంబాబు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

అక్షరాస్యత మానవ హక్కు

ప్రపంచాన్నిమార్చే శక్తి విద్యదే - రోటరీ జిల్లా చైర్మన్ జెసి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి : అక్షరాస్యత అనేది ప్రపంచంలో ఉన్న ప్రతి మానవుని హక్కని రోటరీ జిల్లా చైర్ జె సి రాజు విద్యార్థులకు సూచించారు. రోటరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేసిక్ ఎడ్యుకేషన్ మరియు అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక శ్రీ సాయి డిగ్రీ కాలేజీ లో విద్యా.. అక్షరాస్యత ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాన్నిరోటరీ క్లబ్ కార్యదర్శి కె వి శివ కాంత్ ఆధ్వర్యంలో కాలేజ్ డైరెక్టర్ చుక్క రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అధితిగా పాల్గొన్న రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ ప్రతి వారు ప్రత్యేకించి ప్రతి మహిళ విద్యావంతురాలై ఉండాలన్నారు. గ్రాడ్యుయేట్ అయిన ఒక మహిళ ఐదుగురు పురుష గ్రాడ్యుయేట్లతో సమాన మన్నారు. చదువుకున్న మహిళ గృహం ఒక ఆదర్శవంత మైనవిశ్వ విద్యాలయం అని అన్నారు , అలాగే వ్యక్తిని, కుటుంబాన్ని, సమాజాన్ని మార్చగలిగే శక్తి విద్యకు మాత్రమే ఉందన్నారు విద్య మనసుకు పదునుపెట్టి ఆలోచించగల శక్తిని ఇస్తుందన్నారు. డాక్టర్ సజ్జ అప్పల రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థ చేస్తున్న విద్యా కార్యక్రమాలను వయోజన విద్య ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం విద్యార్థులు విద్యా ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు ప్రతిభ కనపరచి న విద్యార్థినులకు బహుమతులను కాలేజ్ డైరెక్టర్ చుక్క రమణ చైర్మన్ జె సిరాజు చేతుల మీదుగా అందుంచారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు , కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పైడితల్లమ్మ జాతర విజయనగర ఉత్సవాల నేపథ్యంలో

నగరంలో పారిశుధ్యపరంగా సంపూర్ణ సేవలు

విశాలాంధ్ర-విజయనగరం: పైడి తల్లమ్మ జాతర విజయనగర ఉత్సవాల నేపథ్యంలో నగరంలో పారిశు ధ్యపరంగా సంపూర్ణ సేవలు అందించి ప్రజలందరి మనన్నలు పొందే విధంగా కృషి చేయాలని ప్రజారోగ్య సిబ్బందికి విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య నిర్దేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఛాంబర్ లో పారిశుధ్య పర్యవేక్షకులు, మేస్త్రీలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైడితలమ్మ జాతర మరియు విజయనగర ఉత్సవాలకై 1200 మంది ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసామని చెప్పారు. అలాగే నేటి నుండి ప్రజారోగ్య సిబ్బందికి శెలవులు మంజూరు చేయడం లేదని చెప్పారు. గతం కన్నా మిన్నగా పారిశుధ్య సేవలు ఉండాలని అన్నారు. ఇప్పటివరకు అందించిన సేవలను అనుభవాన్ని రంగరించి బాగా పనిచేయాలని సిబ్బందికి నిర్దేశించామన్నారు. ఎక్కడా వీధులలో చెత్తలు లేకుండా చూడాలన్నారు. కాలువలలో మురికి పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని చెప్పారు.ఇంటింటి చెత్త సేకరణ 98% మించి ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా మురికివాడల ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. అందరి కృషి ఫలితంగా ప్రజా మన్ననలను పొందాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పారిశుధ్య పర్యవేక్షకులు అచ్చిరెడ్డి, సాలెంరాజు, రామకృష్ణ, రవి శేఖర్,రామారావు తదితరులు పాల్గొన్నారు.

బుషింగి లో అక్టోబర్ 1 మేఘా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-వంగర : అక్టోబర్ 1న మండలంలో రుషింగి లో మెగా మెడికల్ క్యాంపునిర్వహించనున్నారు. దుర్గా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎలకల రాజగోపాలరావు శశికళ దంపతులు ఆధ్వర్యంలో దసరా నవరాత్రి మహోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బుషింగి గ్రామానికి చెందినప్రస్తుతంరాజాం సురేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎలకల సురేష్ కుమార్, సుదర్శని ల దంపతులు ఇరువురు డాక్టర్లుఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించనున్నారు. ఈ మెగా మెడికల్ క్యాంపును చుట్టుప్రక్కల ప్రజలు సద్వినియం చేసుకోవాలని డాక్టర్ ఎలకల సురేష్ కుమార్ కోరారు.

దూమా బిల్డింగులోకి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

కలెక్టర్ ఉత్తర్వుల మేరకు అట్టహాసంగా ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బుధవారం వేదమంత్రోచ్చారణలతో మిమ్స్ హాస్పటల్ పక్కన ఉన్న దూమా బిల్డింగ్ లోకి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కే. రేఖ అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగింది. 2019వ సంవత్సరంలో కళాశాల ప్రారంభం నుండి, మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల యందు షిఫ్ట్ పద్దతిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నడుస్తున్న విష యం అందరికీ తెలిసిందే. కలెక్టర్ ఉత్తర్వులు మేరకు, తాత్కాలికంగా కేటాయించబడిన దూమా బిల్డింగులోనికి బుధవారం కళాశాల షిఫ్ట్ చేయడం జరిగింది. మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జనార్ధన్ నాయుడు హాజరయ్యారు. పూజా కార్యక్రమం,అధ్యాపకుల అందరితో స్టాఫ్ మీటింగు, కళాశాల ప్రిన్సిపల్ కే. రేఖ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. డి. అప్పారావు, ఐ.క్యూ.ఎ.స్ కోఆర్డినేటర్ డాక్టర్. జి. వి. ఎస్ జయపాల్ రావు, కోఆర్డినేటర్ డాక్టర్. వి. రూపవాణి, డాక్టర్ రమా గీతాదేవి, ఆర్. ఉమామహేశ్వరరావు,తదితర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. దసరా సెలవు లు అనంతరం, ఆరో తేదీ నుండి తరగతులు మిమ్స్ హాస్పిటల్ పక్కన ఉన్న బిల్డింగ్ నందు, అనగా ప్రస్తుతం డిగ్రీ కళాశాలకు కేటాయించబడిన బిల్డింగ్ నందు జరుపబడునని కళాశాల అధ్యక్షులు డాక్టర్. కె. రేఖ తెలియజేశారు. దసరా సెలవులు అనంతరము విద్యార్థులు క్లాసులకు అక్కడే హాజరు కాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

సినిమాను వృక్షాన్ని దర్శించుకొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలలో భాగంగా కీలకమైన ఘట్టం సిరివాను మహోత్సవం సంబంధించి గంట్యాడ మండలం, కొండ తామరపల్లి గ్రామంలో సాక్షాత్కరించిన , శ్రీ పైడితల్లి అమ్మవారి ప్రతిరూపంగా భావించే సినిమాను వృక్షాన్ని బుధవారం ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ బద్దంగా మేళతాళాలు, భాజా భజంత్రీలతో గొడ్డలి పెట్టుతో అమ్మవారి ఉత్సవానికి నాంది పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా పైడితల్లి అమ్మవారి సినిమాను చెట్టును దర్శించుకొని గొడ్డలి పెట్టును వేయడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారీ చల్లని దీవెనలు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా సమన్వయకర్త కోలగట్ల వీరభద్ర స్వామితో పాటు కుమార్తె కోలగట్ల శ్రావణి, అల్లుడు ఈశ్వర్ కౌశిక్, వైసిపి నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి రాజేష్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగంరెడ్డి బంగారు నాయుడు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర కార్పొరేటర్లు, యువజన విభాగ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మరియు ప్రస్తుత వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీనియర్ కార్పెంటర్లకు ఘన సన్మానం

విశాలాంధ్ర -విజయనగరం రూరల్: కార్పెంటర్స్ డే సందర్భంగా బుధవారం విజయ నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో యాక్షన్ టెసా కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు సిర్వా జగ్గన్న చెట్టి హార్డ్‌వేర్ కంపెనీ ప్రతినిధులు 350 మంది సీనియర్ మోస్ట్ కార్పెంటర్‌లను సత్కరించారు. ఈ సందర్భంగా యాక్షన్ టెసా ప్యానెల్స్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, నిర్మాణ పరిశ్రమకు వారి నిశ్శబ్ద సేవలను గుర్తించి కార్పెంటర్లను సత్కరించడానికి ప్రతి సంవత్సరం ‘టెసా సలాం’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వయసు కారణంగా పని చేయలేకపోతున్న అనుభవజ్ఞులైన కార్పెంటర్లకు కంపెనీ అనేక సంక్షేమ చర్యలు తీసుకుంటోందని శివ జగ్గన్న చెట్టి హార్డ్‌వేర్ కంపెనీ చైర్మన్ శివ నారాయణ మూర్తి మరియు మేనేజింగ్ డైరెక్టర్ శివ జగన్ అన్నారు. అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లిలో రూ.1150 కోట్ల పెట్టుబడితో తన ప్రణాళికను ఏర్పాటు చేసినందుకు యాక్షన్ టెసా కంపెనీకి శ్రీ జగన్ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తర ఆంధ్ర ప్రాంతంలోని చాలా మంది యువకులకు కంపెనీలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యాక్షన్ టెసా ఏరియా మేనేజర్ వాసుపల్లి సామ్యూల్ మాట్లాడుతూ, వడ్రంగులకు శిక్షణ ఇవ్వడానికి మరియు కలప పరిశ్రమలో మార్పులను వారికి తెలియజేయడానికి కంపెనీ ప్రతి నెలా సమావేశాలను నిర్వహిస్తుందని అన్నారు. విజయనగరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వడ్రంగులు తమ సేవలను గౌరవించి గుర్తించినందుకు రెండు సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

విజయనగరం ఉత్సవాల్లో

కళా ప్రదర్శనలకు అవకాశం

దరఖాస్తులు సమర్పించుటకు ఆఖరు తేదీ సెప్టెంబర్ 30

దరఖాస్తులు సమర్పించవలసిన కార్యాలయం : మహారాజా సంగీత కళాశాల

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం ఉత్సవాల్లో అక్టోబర్ 5,6 తేదీలలో స్థానిక మహారాజా సంగీత కళాశాల లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెన్యూ ఇంచార్జ్ ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన దలచిన వారు తమ వివరాలను స్థానిక మహారాజా సంగీత నృత్య కళాశాల నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల అందజేయవలసి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కు సెప్టెంబరు 30 వ తేదీ ఆఖరు తేదీయని, గడువు తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించ బడవని తెలిపారు. క్లాసికల్ , సెమి క్లాసికల్ , భక్తి సంగీతం బృంద నృత్యాలకు మాత్రమే అవకాశం కలదని, ప్రతి బృందం ప్రదర్శనకు 15 నిముషాలు లోపల సమయం కేటాయించడం జరుగుతుందని తెలిపారు.. ఎంపిక చేసిన బృందాలకు ప్రదర్శించ వలసిన తేదీ, సమయం టెలిఫోన్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని, దరఖాస్తు నందు టెలిఫోన్ వివరాలను కూడా రాయవలసి ఉంటుందని అన్నారు. ఒక ఇంటి నుండి ఒక బృందంకు ఒక ప్రదర్శనకు మాత్రమె అవకాశం ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు..వివరాలకు 63002 18551 సునీల్ కుమార్ ను , 93986 27642 గణేశ్ ను సంప్రదించాలని తెలిపారు.

డి.ఆర్.టి రెస్టారెంట్ & దాబా ప్రారంభించిన మిరాకిల్ సాఫ్ట్‌వేర్ చైర్మన్ లోకం ప్రసాద్

యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా

స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని పిలుపు



విశాలాంధ్ర-పూసపాటిరేగ: యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని వ్యాపార రంగంలోకి అడుగులు వేయాలని మిరాకిల్ సాఫ్ట్వేర్ సంస్థ చైర్మన్ లోకం ప్రసాద్ పిలుపునిచ్చారు. కొవ్వాడ అగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మించిన డి.ఆర్.టి రెస్టారెంట్ అండ్ దాబా ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెల్లిమర్ల నియోజకవర్గంలో స్వయం ఉపాధికి అనేక అవకాశాలు ఉన్నాయని, చదువుకున్న యువకులు ఉద్యోగాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగానే స్టార్టప్ కంపెనీలు స్థాపించేందుకు ఎమ్మెల్యే లోకం నాగమాధవి ప్రోత్సాహక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అలాగే, కోట్ల దామోదర్‌రావు హోటల్ వ్యాపారంలోకి అడుగు పెట్టినందుకు అభినందనలు తెలిపారు. త్వరలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమయ్యే సరికి పరిసర మండలాల్లో అనేక హోటల్స్, అంతర్జాతీయ స్థాయి రెస్టారెంట్లు ప్రారంభమవు తాయని, వాటికి దీటుగా స్థానిక యువకులు కూడా హోటళ్లు, రెస్టారెంట్లు ఏర్పాటు చేసి విజయవంతమైన వ్యాపారులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు వారి కుటుంబ సభ్యులు, టీడీపీ మండల అధ్యక్షుడు మహంతి శంకర్రావు, మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, టీడీపీ మాజీ లీగల్ సెల్ లాయర్ అప్పలనాయుడు, కడగల ఆనంద్, గోవిందపురం సర్పంచ్ బాల అప్పలరాజు, మండల జనసేన నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గంట్యాడ మండలం అందరి సహకారంతో అభివృద్ధి : ఎంపీపీ హైమావతి

విశాలాంధ్ర -గంట్యాడ: గంట్యాడ మండలం ని అందరి సహకారంతో అభివృద్ధి పదంలో ముందంజలో నడిపిస్తున్నానని ఎంపీపీ పీరు బండి హైమావతి అన్నారు. మండల అధ్యక్షురాలుగా పదవీ స్వీకారం చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసి 5వ సంవత్సరములో అడుగుపెడుతున్నానని ఎంపీపీ హైమావతి అన్నారు ఇన్చార్జి ఎంపీడీవో రాములమ్మ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నానని అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు అందరూ భాగస్వామ్యులు కావడం వలన అందరి సహకారంతో మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎల్లవేళలా ప్రజా సమస్యలను పరిశీలించడమే తన కర్తవ్యమని ఎవరు ఎప్పుడు వచ్చినా తన వంతు సహకారం అందించి సమస్యలను పరిష్కరిస్తానని పార్టీలకతీతంగా పనిచేయడమే నా లక్ష్యమని ఎంపిపి హైమావతి అన్నారు. కొంతమంది అధికారులు రాజకీయ నాయకులు సమావేశంలో మాట్లాడారు. ఎంపీపీ హైమావతి జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ జైహింద్ కుమార్ దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు. జైహింద్ కుమార్ దంపతులను జడ్పిటిసి వర్రి నరసింహమూర్తిను తహసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి ఇన్చార్జ్ ఎంపీడీవో రాములమ్మ అధికారులు సాలు వాళ్లతో సత్కరించారు. ఎంపీపీ హైమావతి జడ్పిటిసి వర్రి నరసింహమూర్తి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ జైహింద్ కుమార్ ఎంపీటీసీలను సాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగినందుకు ఎంపీపీ హైమావతి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

28 నుంచి సరస్ ఎగ్జిబిషన్

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

డ్వాక్రా బజార్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 28 నుంచి పట్టణంలో అఖిలభారత డ్వాక్రా బజార్ ను (సరస్ ఫెయిర్-2025) ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారు. స్థానికంగా పెద్ద చెరువు గట్టు ఎదురుగా ఉన్న మాన్సాస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసే ఈ ప్రదర్శన 28 నుంచి అక్టోబరు 8వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ సరస్‌కు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం సాయంత్రం కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డితో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ డ్వాక్రా బజార్‌లో స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ కళాకారులు తయారు చేసిన చేనేత హస్త కళలు, చేనేత ఉత్పత్తులు, గృహ అలంకరణలు, ఆహార ఉత్పత్తుల ప్రదర్శనతోపాటు అమ్మకాలు జరుగుతాయని, ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలనుంచి సైతం పేరుపొందిన సంఘాలు, సంస్థలు హాజరై, తాము తయారు చేసిన వస్తువులను, హస్త కళలను ప్రదర్శనకు ఉంచుతాయని తెలిపారు. సరస్ ప్రాంగణంలో ప్రతీరోజూ సంగీత నృత్య ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేశామని, ఈ ప్రదర్శనను ప్రజలు ఉచితంగా సందర్శించవచ్చునని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు, ఎపిడి సావిత్రి పాల్గొన్నారు.

పంచాయతీ వేలం పాటలు కూటమి పార్టీల నాయకుల లబ్ధికోసమే ...

వైసిపి జిల్లా అధికారి ప్రతినిధి దగ్గుపల్లి

విశాలాంధ్ర-పాయకరావుపేట: పంచాయితీకి చెందిన దుకాణాలు వేలంపాట నిర్వహణ కూటమి పార్టీల నాయకుల లబ్ధి కోసమే కానీ, పంచాయతీకి ఆదాయం పెంచేందుకు కాదని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయి బాబా ఆరోపించారు. తనకు చెందిన దుకాణంతో పాటు, తునికి చెందిన మరో వైసీపీ నాయకుడు దుకాణాలు ఉన్నాయని వాటిని కూటమి పార్టీల నాయకులకు గుప్పెట్లో తెచ్చుకునేందుకు అర్థాంతరంగా, ఏడాది మధ్యకాలంలో వేలం పాటలు నిర్వహించారని తెలిపారు. అధికారులు నిర్వహించిన వేలం పాటలో పాటదారులు రింగ్ అయ్యి పంచాయతీకి ఆదాయం రాకుండా చేశారని విమర్శించారు. ప్రస్తుతం షాపులో ఉన్న యజమానులు ప్రతి ఏటా పది శాతం అద్దె పెంచుతూ పంచాయతీకి చెల్లిస్తున్నారని, ప్రస్తుతం నిర్వహించిన వేలం పాటలు 10 శాతం కూడా పెరగలేదని తెలిపారు. పంచాయతీకి ఆదాయం వచ్చిందో, గండి పడిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఏటా మార్చి నెలాఖరులో వేలంపాటలు, పొడిగింపు కార్యక్రమం నిర్వహించే వారిని ఈ ఏడాది మాత్రం 6 నెలలు ముందుగానే వేలంపాటలు నిర్వహించడం వ్యాపారుల పొట్ట కొట్టడమే అన్నారు. ప్రస్తుతం వేలం పాటలు కైవసం చేసుకున్నవారు ఏప్రిల్ 1వ తేదీ నుంచి షాపుల్లో వారు వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం ఇచ్చారని, దీనికోసం ఆరు నెలలకు ముందు వేలం పాటలు నిర్వహించటం ఎందుకో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. వేలంపాటలు జరిగిన తీరు పత్రికల్లో వచ్చిన వార్తలు, వీడియోలు, షాపులు కేటాయింపు చూస్తే అర్థమవు తుందని అన్నారు. పంచాయతీ దుకాణాలు ఏడాదికోసారి వేలంపాట నిర్వహించడం సరికాదని, వ్యాపారం చేసుకునేవారు ఏడాదికోసారి దుకాణాలు మార్చితే వ్యాపారాలు జరుగుతాయా అని ప్రశ్నించారు. వేలంపాటలు రద్దుచేసి తిరిగి మార్చి నెలాఖరులో వేలంపాటలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకెళ్తామని దగ్గుపల్లి సాయిబాబా తెలిపారు.